# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు; పత్రికాధిపతి: నెల్లూరు శ్రీరామమూర్తి



**విఆర్ కాలేజి ఎదురుగా కొట్టు బాడుగకు**

నెల్లూరు వి.ఆర్. కాలేజి ఎదురుగా C.S.C. కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో Shop No. 4 సుమారు 190 చ. అడుగులు గల షాపు బాడుగకు ఇవ్వబడును.

— వివరములకు —

చిన్ని శ్రీనివాసులు శెట్టి జ్యూలర్స్
ప్రో: చిన్ని వెంకట సుబ్బారావు
13/98 మండపాలవీధి
నెల్లూరు Ph: 31948

శ్రీ చందన మెడికల్స్ అండ్ ఫ్యాన్సీ
16/481C, పొగతోట
నెల్లూరు.
ఫోన్: 23051


# జకె బోర్డెందుకు త్రిప్పినట్లు?

ఆనం, మాగుంట వర్గాల మధ్య మరీ పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేట్లుంది. వర్గాల మధ్య రాజకీయ స్పర్థలు మనకేమీ కొత్త



కాదు. స్వాతంత్ర్యం పూర్వం నుంచి కూడా జిల్లా కాంగ్రెస్‌లో గ్రూపులున్నాయి; వాటి మధ్య విభేదాలున్నాయి; ఎన్నికలలో వెన్నుపోట్లున్నాయి; బహిరంగ కలహాలున్నాయి. ఆనం వర్గం ఒక్కటై ఒకటిగా, తక్కిన వారందరూ ఒకటిగా పోరాడిన సందర్భాలూ వున్నాయి. స్వర్గీయ ఎసి. డాక్టరు బెజవాడ గోపాల రెడ్డి రెండు ముఠాలకు నాయకత్వం వహించి 1952 లోనే ఒకరినొకరు ఓడించుకున్నారు. ఆనం కుటుంబ నిరంకుశాధికారం పై నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి ఒకసారి తిరుగుబాటు లేవదీసి పోరాడారు. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నేదురుమల్లి జనార్దన రెడ్డిల వర్గ సమరం ఎంతటి తీక్షణమైనదో, సుదీర్ఘమైనదో వేరె చెప్పనవసరం లేదు. రాజకీయాలలో మనస్పర్థలు తలెత్తడం, ఎత్తుకు పై ఎత్తులు వేసి చిత్తు చేయడం కొత్త కాదు; అందులో వింత, విశేషమూ లేవు. కాని ఈ ముఠా చరిత్రలకు, ఇప్పుడు ఆనం, మాగుంటల మధ్య జరుగుతున్న పరిణామాలకు పోలిక కన్పడడం లేదు. రాజకీయ విభేదాలను రాజకీయాలకు పరిమితం చేసి వ్యక్తిగత స్నేహాన్ని కాపాడుకునే మానసిక వైశాల్యం, హృదయ ఔదార్యం నాటి వారిలో కాగడా వేసి వెతికినా కన్పించడం లేదు. వ్యక్తిగత స్థాయిలో ప్రతీకారేచ్ఛ, క్రోధం, నిందా పూర్వక సంభాషణలు, రాజకీయేతరంగా దెబ్బ తీయడానికి అవాంఛనీయ శక్తుల సమీకరణ వంటి దురదృష్టకర పరిణామాలు తటస్థిస్తున్నాయి. చాలా అసహ్యంగా, ఆందోళన కరంగా వుంది పరిస్థితి. ఎందుకింత దిగజారి ప్రవర్తిస్తున్నారో, తమను తామెందుకు అధికంగా అంచనా వేసుకుంటున్నారో అర్థమే కావడం లేదు. ఈ మొత్తం రభస పట్ల జిల్లా ప్రజానీకం ఎంత తీవ్రంగా ప్రతిస్పందిస్తున్నారో తెలుసుకో గల్గితే; తమ ఆవేశపూరిత నిందారోపణలు, అసాంఘిక శక్తులను రెచ్చగొట్టి ప్రతీకారం తీర్చుకోవాలనుకునే కుత్సిత వైఖరుల వల్ల ఎటువంటి విష పరిణామాలు తలెత్తుతాయో ఊహించుకో గల్గితే అంతటి పొరపాట్లు చేయరు.

ఈ హిత బోధ వ్యర్థం; అదెవరిచెవికీ ఎక్కదు. కాని, వాస్తవాలు చూడలేని గ్రుడ్డితనంతో వీరు వేస్తున్న తప్పటడుగులకు తమ కాళ్లా జత చేస్తున్న ఇతర నాయకులను చూస్తుంటేనే ఆశ్చర్యం కల్గుతున్నది. నెల్లూరు ఎమ్మెల్యే జెకె రెడ్డి ఈ ఖరదలో కాలేయడం మరీ విచిత్రం. మాగుంట రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చాలా లొసుగు లున్నాయని, అధికార దుర్వినియోగం, ప్రజాధనం దుబారా జరుగుతున్నదని ఇచ్చిన పత్రికా ప్రకటనకు జెకె రెడ్డి

కొరవ 14 పేజీలో

### ఆనం, మాగుంట రగడతో జిల్లా రాజకీయాలు రంజుగా తయారౌతున్నాయి; రంగులు మారుతున్నాయి!


PHONE:
27788

**MODERN SCHOOL**

SARASWATHI NAGAR, NELLORE - 2.

- The unique opportunity of Indian representation at Japan for Junior Red Cross meet for the only South Indian was to MODERN SCHOOL student.
- Computer Aided education from play class.
- Environmentally beautiful campus to the visual delight.
- "The Best School Award" was given by Sarada Sahiti Samithi to MODERN SCHOOL.
- Very First Tenth Batch had the honour of being District first. Second batch ofcourse got away with cent percent first classes. we are optimstic of a Hat - trick with the third batch.
- The Bonanza of maintaining cent percent results since 1984 was with our seventh class.



YET WE DO NOT SAY
WE ARE THE BEST
WE ONLY DO OUR BEST

ADMISSIONS COMMENCED

# ఇంక సిఎంను పట్టపగ్గాలు లేవు!

కర్నూలు ఉపఎన్నికలో ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గెలుపు ఖాయమని తేలిపోయింది. ఈ పత్రిక పాఠకులకందే సమయానికి లెక్కింపు జరిగి పోయి వుంటుంది; విజయ వార్త మార్మోగు తుంటుంది. ఓటర్ల తీర్పు బ్యాలెట్ పెట్టెలలో భద్రంగా వున్నప్పుడే గెలుపును వూహించడం, ఖచ్చితంగా తేల్చి చెప్పడం సాహసంగానే కన్పించినా, పోలింగు రోజు వాతావరణం చూసిన వారెవరికైనా


> **కర్నూలు ఉపఎన్నికలో గెలుపు ఖాయమని తేలిపోవడంతో విజయ భాస్కర రెడ్డి గాలిలో తేలిపోతున్నారు!**

పరిస్థితి స్పష్టంగా అర్థమై పోతుంది. ఎన్నికల కమీషనర్ శ్రీ టిఎన్ శేషన్ వెయ్యి కళ్లతో పహారా కాసినప్పటికి కర్నూలు ఓట్ల దొంగతనం ఆపలేక పోయారు. తరాల తరబడి రాయలసీమ గ్రామ సీమలలో పాతుకపోయిన దౌర్జన్య రాజకీయాల నుంచి సామాన్య ఓటరును విముక్తి చేయడం ఒక్క శేషన్ వల్ల సాధ్యం కాదని లోకానికి వెల్లడైంది. ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి ఎంతో నేర్పుతో, చాకచక్యంతో శేషన్ అల్లిన పద్మవ్యూహం నుంచి తప్పించుకున్నాడు. ఆఖరి రోజు వరకు

గుక్కిరి మిక్కిరి లేదు. ఒక్క అంగుళం అతిక్రమించలేదు. ప్రతి అడుగూ ఆచి తూచి వేశారు. అనుచర బలగాన్నంతటినీ అదిమి పట్టి వుంచారు. శేషన్ ఎందరు పరిశీలకులను పంపినా, తానే స్వయంగా వూరూరు తిరిగినా ఒక్క తప్పు కనిపెట్టలేక పోయారు. ఏ మాత్రం అవకాశం లభించినా ఎన్నికను వాయిదా వేయడమో, రద్దు చేయడమో జరిగి పోయ్యుండేది. అందుకోసం కాచుకొని వున్నట్లు ప్రవర్తించాడు శేషన్. కర్నూలు పట్ల ఆయన ఆసక్తి, ఆతృత అట్లనే వుండినాయి. కాని విజయభాస్కర రెడ్డి ఆయనకా అవకాశం ఇవ్వలేదు. అంతా శేషన్ చెప్పినట్లే నడుచు కుంటున్నట్లు భ్రమింపజేసి, పోలింగు రోజు తన యాభై ఏళ్ల రాజకీయానుభవ సారాన్నంతా రంగరించి మరీ వ్యూహం రచించాడు. ప్రశాంతంగా రిగ్గింగు జరిపించేశాడు. ఇతర జిల్లాల నుంచి వేల సంఖ్యలో తరలి వచ్చిన జనం ఎక్కడ దాగుకొని వుండినారో తెలియదు కాని, పోలింగు సమయానికి

బూతుల వద్ద నికరమైన ఓటర్ల వలె నిలబడి పోయారు. సందు దొరికిన దగ్గరంతా బ్యాలెట్ పెట్టెలు నిండి పోయాయి. తెలుగు దేశం ఈ చాణక్య పథకం ధాటికి దిమ్మెర పోయింది. అసలే అంతంత మాత్రమైన వారి పార్టీ యంత్రాంగం ఈ అదురు దెబ్బకు చిందర వందరైంది. సగం పైగా పోలింగు స్టేషన్లలో తెలుగు దేశానికి ఏజెంట్లు సైతం దొరకలేదు. బయట నుంచి పంపిన ఏజెంట్లు, ఎమ్మెల్యేలతో సహా ప్రేక్షకులై పోయారు. రిగ్గింగ్ నిర్విఘ్నంగా జరిగి పోయింది. శేషన్ డేగ కళ్లలో పకడ్బందీగా కారం చల్లారు. ఒక్కటే ఉపశమనం - ఎక్కడా దౌర్జన్యాలు లేక పోవడం. ముఖ్యమంత్రి స్వగ్రామంలో మాత్రం తెలుగుదేశం కార్యకర్తల వీపులు పగిలి పోయాయి.

ఎట్లయితేనేం సిఎం అంతిమ విజయం తనదేనని నిరూపించు కున్నాడు. శాసన సభ ఎన్నికలు ఐదు నెలల్లో వున్న సమయంలో ప్రతిష్టాత్మకమైన ఈ గెలుపు విజయ భాస్కర రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కూడా అపరిమిత నైతిక స్థైర్యాన్ని చేకూరుస్తాయి. రాజకీయంగా ఇక సిఎంను పట్ట పగ్గాలుండవు. రాజశేఖర రెడ్డి వంటి అసమ్మతి వాదులను ఆయనింక ధైర్యంగా ఎదుర్కో బోతాడు. అధిష్టాన వర్గం కూడా ఇంతకు ముందు వలె సిఎం వ్యవహారాలలో వేలు దూర్చలేదు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రికి అంతటి పనే సబ్బరం ఏర్పడటం అదృష్టమేననాలి.




తెలుగుదేశం పార్టీకి మాత్రం ఇది కోలుకోలేని పిడుగు పాటు. ఎన్నికల కమీషన్ యావత్తు అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినా ఒక్క ఉప ఎన్నికకు పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయలేక పోవడం ఆ పార్టీ దీన స్థితిని చాటుతున్నది. మంది మార్బలమంతటినీ పోగు చేసినా విజయభాస్కర రెడ్డికి ఆగర్భ శత్రువులన్న వారందరినీ కూడగట్టుకున్నా పోలింగు బూతులలో ఏజంట్లను పెట్టుకోలేని దయనీయ పరిస్థితిలో వుండటం ఎన్టీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవలసిన విషయం. ఓటమి పరాభవం కంటే ఈ చేతకాని తనమే తెలుగుదేశం కార్యకర్తలలో నిరుత్సాహ భావాన్ని ప్రేరేపిస్తున్నది. సాధారణ ఎన్నికలు జరగ బోయేటప్పుడు ఇదెంత పెద్ద షాకో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా!


ఫోన్ . 27354
**జమీన్ రైతు**
సంవత్సర చందా రూ. 100/-
అర్ధసంవత్సర చందా రూ.50/-
విడిప్రతి రూ. 2-00 లు



ఫోన్స్: 23538, 26648

## NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

రోహిణీనగర్ (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు -3. (A.P).

**1994 ఇంటర్ పరీక్షలలో 81% ఫస్టు క్లాసులతో 90% ఉత్తీర్ణతను సాధించిన సంస్థ.**

**1994 - 95 విద్యా సంవత్సరములో జూనియర్ మరియు సీనియర్ ఇంటర్‌కు అడ్మిషన్లు జరుగుచున్నవి.**

GROUPS: M.P.C. మరియు Bi.P.C. MEDIUM: ENGLISH / TELUGU

అనుభవపరులైన అధ్యాపకులచే ఇంటర్ బోధన మరియు **EAMCET** శిక్షణ.

**11.6.94** నుండి సీనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభం.

రెసిడెన్షియల్ సౌకర్యముతో ఫీజు **Rs. 15,000/-**

సెమి-రెసిడెన్షియల్ సౌకర్యముతో ఫీజు **Rs. 7,000/-**

డే స్కాలర్లకు ఫీజు **Rs. 4,500/-**

నెల్లూరు నగరములో నివసించు విద్యార్థినీ, విద్యార్థులకు VAN / BUS సౌకర్యము కలదు.

## నెల్లూరు సెంట్రల్ స్కూలు

రోహిణీ నగర్, నెల్లూరు

సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి అనుబంధ సంస్థ

Jr. K.G. & Sr. K.G. మరియు I నుండి VI తరగతుల వరకు అడ్మిషన్లు ప్రారంభమైనవి. పూర్తి వివరములకు NCS ఆఫీసు నందు సంప్రదించండి.

- **K.S. Rao,** Correspondent

# రావూస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

చెముడుగుంటపోస్టు, వెంకటాచలం మండలం నెల్లూరు

ఫోన్: 26046, 23781

## 1994 ఇంటర్ స్టేట్ ర్యాంకులు సాధించిన అగ్రశ్రేణి సంస్థ

STATE 1ST RANK



**G. YAMINI**
H.T. No. 550869
Marks: 933/1000

STATE 4TH RANK



**G. CHANDRA SEKHAR REDDY**
H.T. No. 550834
Marks: 928/1000

STATE 9TH RANK



**C. BHRAMARAMBA**
H.T. No. 550857
Marks: 922/1000

## OTHERS IN TOP 20 RANKS

### M.P.C.



**D.S. Suresh**
H.T. No. 550796
Marks: 931/1000



**Y. Suresh**
H.T. No. 550801
Marks: 927/1000



**S. Sankar Sai Kumar**
H.T. No. 550800
Marks: 925/1000

### Bi.P.C.



**M. Ramu**
H.T. No. 550846
Marks: 919/1000



**G.N. Naga Prasad**
H.T. No. 550864
Marks: 911/1000

## సీనియర్ & జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవి.

రూ. 50/- M.O./D.D. పంపి అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

రూ. 1000/- M.O./D.D. పంపి సీటు రిజర్వు చేసుకొనవచ్చును.

# రావూస్ రెసిడెన్షియల్ హైస్కూల్

6 నుండి 10 వ తరగతులకు ఇంగ్లీషు & తెలుగు మీడియాలలో స్టేట్ సిలబస్ నందు అడ్మిషన్లు జరుగుచున్నవి.

రూ. 30/- M.O./D.D. పంపి అప్లికేషన్, ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

# నెల్లూరు లబ్ధప్రతిష్ఠులు
## విలేఖరుడు

## రామానాయుడు జయంతి

జమీన్‌రైతు స్థాపక సంపాదకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి జయంతి సభ, జూన్ 3 తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జమీన్‌రైతు ఆవరణంలో జరుగుతుంది. ఆంధ్రజ్యోతి దినపత్రిక రెసిడెంట్ ఎడిటర్ శ్రీ ఐ. వెంకట్రావు రామానాయుడు అవార్డు స్వీకరించి, సమకాలీన పత్రికా రంగం పై ప్రసంగిస్తారు. డాక్టరు బెజవాడ గోపాల రెడ్డి గారు అధ్యక్షిస్తారు. ఇళ్ల మంత్రి శ్రీ పసల పెంచలయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ఈ జమీన్‌రైతు పండుగకు మా పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అందరూ విచ్చేసి సభకు నిండుదనం తేవాలని మా విన్నపం.

ఇదే సభలో దీర్ఘ కాలం జమీన్‌రైతు విలేఖరిగా పనిచేసిన కవి, పండితుడు, కావలి రిటైర్డ్ టీచరు, 82 సంవత్సరాల సహస్రమాసోపజీవి శ్రీ కేసరి సుందర రామశర్మను డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారు తన స్వంత నిధి నుంచి సత్కరిస్తారు.

## జనార్ధన రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నేదురుమల్లి జనార్ధన రెడ్డి 25 తేదీ నెల్లూరు వచ్చారు. తాగిరేజ గూడూరు, శిశవరం, చిల్లకూరు, వెంటేరు, జమీన్ కొత్త పాళెం తదితర గ్రామాల్లో మంచి నీటి పథకాలు ప్రారంభించారు. 26 తేదీ వెంకటగిరి నియోజక వర్గ గ్రామాలు తిరిగారు; 27 తేదీ ఉదయం నెల్లూరు వచ్చి పెండ్లిండ్లలో అటెండెన్సు వేసుకొని వారాదు వెళ్లారు. మిగతా కార్యక్రమ మింకా ఖరారు కాలేదు.

## టిటిడి జెఇఒగా మన సత్యనారాయణ

నెల్లూరు డిఆర్‌ఓగా సుపరిచితుడు, గత కొద్దికాలంగా నెల్లూరు హౌసింగ్ బోర్డు ఎండిగా వున్న శ్రీ సి.హెచ్. సత్యనారాయణను తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు. 26 తేదీ ఉదయం తిరుపతి వెళ్లి ఛార్జి తీసుకున్నారు.

సత్యనారాయణ గారు నిజాయితీ పరుడైన అధికారి. అమిత మెతక. అపారమైన దైవచింతన వుంది. తిరుమల దేముడి సేవ ఆయనకు అయాచితంగా వచ్చిన అవకాశం.

## ఆర్టీసికి కొత్త ఆర్ఎం

నెల్లూరు డివిజన్ ఆర్టీసికి మేనేజర్‌గా హైదరాబాదు మెకానికల్ విభాగం మేనేజరు శ్రీ ఎం.వి. నాగేశ్వర రావు నియమితులైనారు. ఇక్కడి ఆర్ఎం శ్రీ వివిఎస్ రాజాను ప్రమోషన్ మీద హైదరాబాదుకు బదలీ చేశారు.

## ఆత్మకూరు డిఎస్పి

విజిలెన్సు ఇన్స్‌పెక్టర్‌గా, తన స్మగ్లర్లకు పీడ కలలు తెప్పించిన సాహసోపేతుడైన అధికారి శ్రీ రజబ్ అలిని ప్రమోషన్ పైన ఆత్మకూరు డిఎస్పిగా నియమించారు. రజబ్ అలీ పేరు చెప్తే ఇప్పటికీ స్మగ్లర్లకు సింహస్వప్నమే.

## గజదొంగ బాబు అరెస్ట్

రాష్ట్రంలోనే పేరు మోసిన గజదొంగ తుమ్మగుంట బాబును నెల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ గజదొంగ నెల్లూరీయుడే. కాని చోరీలు మాత్రం నెల్లూరులోనే పరిమితం కాక చాలా జిల్లాలలో చేస్తుంటాడట. ఇళ్లలో సైగ్గా దూరి, బంగారు నగలు, డబ్బు అపహరించడంలో ఇతడి నైపుణ్యం అపారమట. ఒక్క నెల్లూరు టౌన్‌లోనే గత ఒకటిన్నర సంవత్సరంలో 31 ఇళ్లు దోచుకున్నాడు. ఇతర జిల్లాలలో ఇంకెన్ని కేసులున్నాయో లెక్కలేదు. నెల్లూరు డిఎస్పి శ్రీ లక్ష్మిరెడ్డి

కొరవ 10 వ పేజీలో


జమీన్‌రైతు

ఆహ్వానం

జమీన్‌రైతు స్థాపక సంపాదకుడు
నెల్లూరు వెంకట్రామానాయుడు గారి
జయంతి
3.6.94 తేది శుక్రవారం సాయంత్రం 6 గంటలకు
నెల్లూరు జమీన్‌రైతు భవన ప్రాంగణంలో
ఆంధ్రజ్యోతి హైదరాబాద్ రెసిడెంట్ ఎడిటర్
శ్రీ ఐ. వెంకట్రావ్
పత్రికా వ్యాసంగం పై ప్రసంగించి రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు
రాష్ట్ర గృహనిర్మాణ శాఖామాత్యులు
శ్రీ పసల పెంచలయ్య
సన్మాన మందజేస్తారు
డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి
ముఖ్యఅతిథిగా పాల్గొంటారు
తాము తప్పక విచ్చేయవలసిందిగా ప్రార్థన.

జమీన్‌రైతు, 3rd క్రాస్ రోడ్, సావిత్రి నగర్ (నిప్పో ఎదురుగా), నెల్లూరు -4.


# పెండ్లిండ్లు

## ఏప్రెల్ పెండ్లిండ్లు

హస్తవాసి కల్గిన కంటి డాక్టరుగా నెల్లూరులో ప్రసిద్ధులైన స్వర్గీయ డాక్టర్ పి. రఘురామ రెడ్డి తనయుడు డాక్టర్ మహేష్; గూడూరు డాక్టర్ల దంపతులు బి. గంగాధర రెడ్డి, బి. సులోచనల తనయ గాయత్రి వివాహం 28 తేది టిటిడిలో జరిగింది.

## మే నెల పెండ్లిండ్లు

గూడూరు, శ్రీ వరిగొండ రాఘవేంద్ర రావు కుమారుడు, మనోహరరావు ఎంఎస్‌సి, ఎంఫిల్, బిఇడి; కందుకూరు శ్రీ రామచంద్రుని పురుషోత్తమ రావు కుమార్తె మంజుల ఎంఏ ఎంఫిల్ పెండ్లి 5 తేది కందుకూరులో వధువు ఇంట జరిగింది.

* * *

వేదాయపాళెం, శ్రీ కొండ్రెడ్డి పట్టాభిరామ రెడ్డి కుమార్తె శ్రీలత బికాం; పోస్టల్ కాలనీ రెసిడెంట్ శ్రీ కెవి కృష్ణారెడ్డి కుమారుడు వెంకట శ్రీనివాసులు రెడ్డి బిటెక్ వివాహం 5 తేది టౌన్‌హాల్‌లో జరిగింది.

* * *

వేద సంస్కృత కళాశాల లెక్చరరు, సంస్కృతాంధ్రాలలో అపార పాండిత్యం కల్గిన మేధావి డాక్టర్ ఉడాలి నరసింహ శాస్త్రి సోదరి కృష్ణవేణి బిఎస్‌సి, బి.ఇడి; శ్రీ ఎం. రామమూర్తి తనయుడు రాఘవేంద్ర రావు బికాం., బి.ఇడిల పెండ్లి 1 తేది ఆర్యవైశ్య కళ్యాణ నిలయంలో;

నరసింహ శాస్త్రి సోదరుడు అశ్వత్థనారాయణ బిఎస్‌సి, సిఎఐఐబి; రాజమండ్రి, శ్రీ ఎంఎస్ కృష్ణమాచార్యులు కుమార్తె పద్మావతి ఎంఎస్‌సిల పరిణయం 5 తేది రంగనాయకులపేట మాదాల బాలకృష్ణయ్య కళ్యాణ మండపంలో జరిగాయి.

* * *

రామన్నపాళెం, శ్రీ కరేటి జానకి రామిరెడ్డి మనుమరాలు అంటే హోటల్ వ్యాపారంలో మెళుకువలు తెలుసు కోవడంలోనే వసరులన్నీ హరించుకొని దొంపు బుద్ధిగా వ్యవసాయం చేసుకొంటున్న నెల్లూరు గ్రీన్ ల్యాండ్స్, క్లాసిక్, మద్రాసు నాగార్జున హోటళ్ల స్థాపకుడు, నిత్యసంతోషి, సవ్వడం నవ్వించడం తెలిసిన కపటం లేని స్నేహితుడు కరేటి శ్రీనివాసులు రెడ్డి సోదరుని కుమార్తె మాలిని; రాజపాలెం శ్రీ ఎం. వెంకట శివరామ రెడ్డి కుమారుడు సుభాష్ కుమార్ రెడ్డి పరిణయం 4 తేది కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

* * *

రిటైర్డ్ తాసిల్దారు, రెవిన్యూ చట్టాలు, నిబంధనలను జెరోసన పట్టి పుస్తక రూపంలో వెలువరించిన రచయిత ప్రస్తుతం శ్రీ మాగుంట సుబ్బరామ రెడ్డి నియోజక వర్గ సేవా కార్యక్రమాల పర్యవేక్షకుడు శ్రీ పెల్లూరు నాగభూషణం కుమారుడు దుర్గా ప్రసాద్; తిరుపతి, శ్రీ ఎస్ఎస్ చంద్రశేఖరం కుమార్తె మాధవి పెండ్లి 5 తేది రాఘవ కళ్యాణ మండపంలో జరిగింది.

* * *

పెనుబల్లి మాజీ మునసబు గ్రామ రాజకీయాలలో వేలు పెట్టి చేదు అనుభవాలు చూసిన సిపిఎం సానుభూతి పరుడు శ్రీ పొర్లపల్లి వెంకట నారాయణ రావు కుమార్తె విష్ణుప్రియ, నెల్లూరు స్వర్గీయ కారిపాక మస్తానయ్య కుమారుడు సురేష్‌ల పరిణయం 15 తేది బుచ్చి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగింది.

* * *

కోటపోలూరు శ్రీ వై.సి. రమణారెడ్డి కుమారుడు అంటే స్వాతంత్ర్య సమర యోధుడు, జిల్లాలో తొలి శాసన సభ్యుడు, జమీందారీలకు వ్యతిరేకంగా సాహసోపేతంగా పోరాడిన దేశభక్తుడు రైతు పక్షపా[illegible]యుడు బద్దెవోడి వెంకట నారాయణ రెడ్డి మనుమడు శ్రీనివాస్; రిటైర్డ్ ప్రొఫెసర్

10 వ పేజీ కొరవ


**COROMANDAL AQUACULTURE LTD**

Project Office: 24-II/116, Shanthi Nagar, Dargamitta, NELLORE - 3.

**TENDER NOTIFICATION**

The last date for the issue of tenders i.e., 23.5.94 is further extended upto 1st June. 1994. Sealed Tenders will be issued upto 6 P.M. of 1.6.94. Further, sealed tenders will be received upto 5 P.M. of 13.6.94. by the Chairman or his authorised agent at the above said office.

\- CHAIRMAN

EXCELLENCE THROUGH EDUCATION

# రత్నం రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్

**రత్నం నగర్ - పిడతాపోలూరు - నెల్లూరు - 524 346**

"అనితర సాధ్యం - మాకే సొంతం"
అందరికీ యిది "భావ" నామ సంవత్సరం
మాకు మాత్రం "విజయ" నామ సంవత్సరం

ఇంతవరకు పలుమార్లు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించిన మా కళాశాల **1994** ఇంటర్ పబ్లిక్ పరీక్షలో మరొకసారి రాష్ట్రస్థాయిలో **3**వ ర్యాంకు సాధించి విజయకేతనం ఎగురవేసి తన ఔన్నత్యాన్ని మళ్లీ నిరూపించుకుంది.



రాష్ట్ర స్థాయిలో **3** వ ర్యాంకు సాధించి మాకు గర్వకారణమైన మా ప్రియతమ విద్యార్థి చిరంజీవి అబ్దుల్ రోషన్, హాల్‌టికెట్ నెం. **547181**

- రత్నం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
- రత్నం రెసిడెన్షియల్ మహిళా కళాశాల
- రత్నం రెసిడెన్షియల్ హై స్కూలు
- రత్నం రెసిడెన్షియల్ గర్ల్స్ హైస్కూల్

**1994 - 95 విద్యా సంవత్సరానికి పై విద్యా సంస్థల అడ్మిషన్లు జరుగుచున్నవి.**

రూ. 50/- లు డి.డి. లేదా ఎం.ఓ., పంపి అప్లికేషన్, ప్రాస్పెక్టస్ పొందవచ్చును. చేరదలచిన వారు రూ. 1,000/- లు డి.డి. లేదా ఎం.ఓ. పంపి సీటు రిజర్వు చేసుకొనగలరు.

హైస్కూలు: స్టేట్ సిలబస్ ననుసరించి 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో బోధన.

జూనియర్ కళాశాల: M.P.C., Bi.P.C., గ్రూపులకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో శిక్షణ.

C.B.S.E., I.C.S.E., 10 వ తరగతి ప్రథమశ్రేణిలో పాసయిన వారు ప్రవేశార్హులు.

కె.వి. రత్నం
డైరెక్టర్

# రోజా రుసరుస

"ఇందు" అనే తమిళ చిత్రంలో రోజా నాయిక. పవిత్రన్ దర్శకుడు. ఆ చిత్రం షూటింగ్‌కు ఎ.వి.ఎం. స్టూడియోకి వచ్చిన రోజా కారు దిగగానే నేరుగా డైరెక్టర్ దగ్గరకెళ్లి, " ఏమండీ ! ఇప్పుడే వాహినీ స్టూడియో పక్కన ఈ చిత్రం బ్యానర్ చూశాను. ఈ చిత్రంలో కుష్బూ ఒకే ఒక డాన్స్ చేసింది. ఆమె బొమ్మ పెద్దదిగా, హీరోయిన్ అయిన నా బొమ్మ చిన్నదిగా ఆ బ్యానర్‌లో వేయడం ఏమైనా బాగా ఉందా? ఎంత అన్యాయం ?" అంటూ అంగ్లంలో రుసరుస లాడింది. "అందుకు నామీద పడి ఏడిస్తే ఏమిటమ్మా ప్రయోజనం? నేను ఈ చిత్రానికి దర్శకుడ్ని. పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ వారిది ఆ బానర్ బాధ్యత" అని పవిత్రన్ ఎంత చెప్పినా ఆమె చెవుల కెక్కించుకోలేదు. "నా 'సమరం' చిత్రం ఫెయిల్ అయినప్పట్నుంచీ అందరూ ఇలా నన్ను చిన్న చూపు చూస్తున్నారు," అని నిట్టూరుస్తూ, మేకప్ గదికేసి వెళ్లిపోయింది.

## జూన్ 8న 'నంది' అవార్డులు

జూన్ 8న నంది అవార్డులు ముఖ్యమంత్రి ద్వారా అందజేయ బడతాయి. ఎన్నాళ్లనుంచో వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమమిది.

## ''హలో అల్లుడూ!''

నాగార్జున నటించిన "హలో బ్రదర్" చిత్రం విజయ వంతమైంది; ఆ ప్రేరణతో " హలో అల్లుడూ" అనే టైటిల్‌తో శరత్ దర్శకత్వంలో కె.అనితా నాగేంద్ర నిర్మించే చిత్రంలో సుమన్, రంభ, వాణిశ్రీ, జయచిత్ర, నిర్మల, సత్యనారాయణ, గిరిబాబు, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, ఆలీ నటించబోతున్నారు.



ఎస్‌పి పరుశురామ్ చిత్రంలో శ్రీదేవి చిరంజీవి

# నరేష్‌కు ఇదైనా హిట్ అవుతుందా?

" హిందీ హిట్ చిత్రం 'ఆంఖే' ఆధారంగా జూన్ 12 నుంచి షూటింగ్," అన్నారు విజయ నిర్మల. ఈమె దర్శకత్వం వహించే చిత్రంలో కృష్ణ, నరేష్, సౌందర్య, ఆమని పాత్రధారులు. కృష్ణ నరేష్ కలిసి నటించిన చిత్రం వచ్చి చాలా కాలమైంది. పైగా ఇటీవల నరేష్‌కు మంచి హిట్ చిత్రం ఏదీ రాలేదు. ఆ లోటు ఈ చిత్రం తీరుస్తుందని ఆశించవచ్చు. నరేష్ నటనలో మంచి ఈజ్ వుంటుంది. అయినా ఈ మధ్య ఎందుకు వెనుక బడిపోయాడో ఆలస్యంగా గుర్తించాడు. మంచి సంస్థ, చక్కని కథ వుంటే గాని ఒప్పుకో కూడదనే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పాడు.

# శతదినోత్సవంలో నిర్మాతల నిర్లక్ష్యం

కృష్ణ హీరోగా ఎస్.వి. కృష్ణారెడ్డి దర్శకత్వంలో శ్రీ షిర్డీ సాయి ఫిలిమ్స్ వారు నిర్మించిన "నెంబర్-1" చిత్రం శత దినోత్సవం మే 8 న విజయవాడ 'సిద్ధార్థ కళాశాల'మైదానంలో వైభవంగా జరిగింది. హాజరయిన నటీ నటులను, సాంకేతిక నిపుణులను పట్టించుకునే నాధుడే లేడట! వారికి నిర్మాతలు కనీస ఏర్పాట్లు కూడా చేయకపోగా వేడుకలు పూర్తయ్యాక వారెవ్వరినీ పట్టించుకో లేదట. వారే స్వంత ఖర్చులతో అతి కష్టం మీద హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం చేయవలసి వచ్చిందట." పిక్చరు వసూళ్లు బ్రహ్మాండంగా వున్నాయి. ఉత్సవానికి లక్షలాది జనం హాజరయ్యారు. అంతవరకు బాగానే ఉంది. కాని, ఈ శత దినోత్సవానికి కారకులైన తారలు, సాంకేతిక నిపుణుల పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం ఏమైనా బాగా ఉందా?" అని ప్రతి వారూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సంస్థ మరో చిత్రం నిర్మించి, ఆ చిత్రం విజయవంతమైతే, వేడుకలకు తారలు, సాంకేతిక నిపుణులు ఎలా హాజరవుతారు?

## కొమ్మూరి సాంబశివరావు అస్తమయం

125 కు పైగా సస్పెన్స్ నవలలు రాసి, నవ్యాంధ్ర సాహిత్య వీధిలో అపరాధ పరిశోధక రచనలకూ స్థానముందని నిరూపించి, అసంఖ్యాక పాఠకుల హృదయాలను దూరగొన్న కొమ్మూరి సాంబశివరావు మే 17 ఉదయం తన 67 వ ఏట మద్రాసులోని స్వగృహంలో కాలధర్మం చెందారు. మే 27న ఆయన ఏకైక పుత్రుని వివాహానికి ఓ వంక ఏర్పాట్లు జరుగుతూండగానే ఆయన్ని మృత్యువు కబళించి వేసింది. 1946 లో "తెలుగు సినిమా" పత్రిక, 1950 లో "మంజూష" అనే సాహిత్య పత్రికను ఆయన అసమాన చాతుర్యంతో నడిపారు. " ఒక చల్లని రాత్రి, పట్టుకుంటే లక్ష, నకిలీ మనిషి" చిత్రాలకు కథలు సమకూర్చిన ఈయన పెదనాన్న గుడిపాటి వెంకటాచలం. తల్లి కొమ్మూరి పద్మావతి, నటీమణి, రచయిత్రి.

# జంధ్యాల దశ త్రిప్పిన "ష్.. గప్‌చిప్"

**చిత్రసమీక్ష** — గ్రిద్దలూరు గోపాలరావు

పొలాల్లో వరుసగా ఒకే రకమైన పంటవేస్తే దిగుబడి సరిగ్గా రాదు. పంట మార్పిడి చేస్తుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు.

ఈ సూత్రాన్ని సినిమా నిర్మాతలు, దర్శకులు కూడా పాటించడం అవసరం. దర్శకుడు జంధ్యాల, హాస్య చిత్రాల నిర్మాణానికి పెట్టింది పేరు. మొదట్లో ఆయన తీసిన హాస్య చిత్రాలు బాగా రాణించాయి. పోను పోను ఆయన హాస్య సృష్టి మూస పోసినట్లుండడంతో ఆయన సినిమాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేక పోయాయి. దాంతో జంధ్యాల వెనుకబడి పోయాడు. ఇప్పుడు తాజాగా "ష్... గప్‌చుప్" హాస్య చిత్రాన్ని తయారు చేశాడు. ఈ చిత్రంలో హాస్య ధోరణి దిశ మార్చటంతో జంధ్యాల దశ మారిపోయింది.

కథా రచయిత మొదలుకొని, నటీ నటుల వరకు అందరూ హాస్య బ్రహ్మలనే ఈ చిత్రం కోసం దర్శకుడు ఎన్నుకున్నాడు. ప్రతి సన్నివేశాన్ని హాస్యరసంలో ముంచి తేల్చాడు. చిత్రం ఆదినుంచి అంతం వరకు కడుపునిండా నవ్వుకునేట్లు చేశాడు.

హాస్య రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి కథ వ్రాశారు. బ్రహ్మానందం, బాబూమోహన్, శుభలేఖ సుధాకర్, వేలు, కోట శ్రీనివాసరావు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రాళ్లపల్లి, ఆలీ, శ్రీలక్ష్మి వగైరా హాస్యబ్రహ్మలు

కొరవ 15 వ పేజీలో

**బలాది లేహ్యం**

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్‌ప్రెషరు, మొదలగు వ్యాధులపై పనిచేయును. శీఘ్రశక్తి, రక్తపుష్టి బలము, ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ.40/-లు. మావద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.

**జనార్దన ఆయుర్వేద ఫార్మసి**

4/607, ఉస్మానసాహెబు పేట
నెల్లూరు -524 002.

**ఉత్తరక్రియలు**

మా తల్లి

**దేవిరెడ్డి రామమ్మ గారు**



19.5.94 తేది గురువారం పరమపదించారు
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

4.6.94 శనివారం ఉదయం 10.30 గంటలకు
నెల్లూరు శ్రీనివాస అగ్రహారంలోని మా స్వగృహము నందు జరుగును.

జగదీష్ కుమార్‌రెడ్డి - సాయి కుమార్‌రెడ్డి

డి. రాణి ప్రమీల - కోడలు

కుమార్తెలు:కె. వేదవతి, డి. భువనేశ్వరి, బి. ఉష

అల్లుళ్లు:కె. భక్తవత్సల రెడ్డి, డి. సుధాకర్ రెడ్డి, బి. రామప్రసాద్ రెడ్డి

యం. సుబ్బరామ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు

## జనవాణి

3 పేజీ కొరవ

వ్యాపారం చాలా ఆసక్తికరంగా వున్నాయి. వారు కష్ట జీవులని, నిత్య జీవితం నియంత్రణమని, వ్యాపార మిగులు దాచావు భారతదేశపు అంతర్జాతీయ దుగాసి సమానమన్నారు. వారి శుచి, శుభ్రత, శ్రమశక్తిగా, వ్యాపార రీతులు, విదేశీయులను ఆకర్షించే విషయాలు భారతీయులకు వారు చెప్పినట్లు అనుసరణీయాలు. ఈ పద్ధతిగా లన్నింటికీ మూలం వారి మిశ్రమ సంస్కృతి. విద్య నిత్యజీవనాహార విధానాలు కారణమని చెప్పవచ్చు. సింగపూరు పేరు వెనుక గల చారిత్రాత్మక విశేషాలను పరిశీలిస్తే పూర్వం జంబూ ద్వీపపు తూర్పు కోస్తాలోని పూంపుహార్ వాకాశ్రయం నుంచి సరకుల తోట కొన్ని ఓడలు యావద్వీపానికి బయలుదేరాయి. ఆ ద్వీపాన్ని తుంగ వంశపు రాజులు పరిపాలిస్తుంటే వారు,వీరికి జంబూ ద్వీపపు తూర్పు కోస్తా రాజులకు బంధుత్వంతో పాటు వ్యాపార సంబంధాలూ వుండేవి. ఆ సమయంలో సముద్రంలో సంభవించిన తుఫానుకు ఓడలన్నీ మునిగి పోయాయి. బలమైన దేహ దారుఢ్యం గల్గిన ఈతగాండ్లు మాత్రం ఓడల నుండి బయట పడి కనుచూపు మేరలో నున్న దీవుల సముదాయానికి చేరేందుకు ఈదటం మొదలెట్టారు. వీరందరిలో ఒక సైనిక వ్యాపారి మాత్రమే ఆదీవులను చేరగలిగారు. సింహబలుడైన ఇతర్ని తరువాత అక్కడికి చేరిన వాళ్లు సింహబాహుడని పిల్చి, అతడున్న ప్రదేశానికి సింహబాహుపురు అని పేరు పెట్టారు. అది దాను దాను సింగపూరైనది. ఈ వివరాలన్నీ కాలనీ ఆఫ్ సింగపూర్ అనే పేరుతో సింగపూర్ ప్రభుత్వం ప్రచురించిన పుస్తకంలో వున్నాయి.

హైదరాబాదు ప్రొఫెసర్ ఎం. అచ్చిరెడ్డి

### శేషన్ ఇన్స్పైర్ సొసైటీ పెట్టాలి

గతవారం 'జమీన్‌రైతు' సంచికలో మీరు పేర్కొన్నట్లు ఎన్నికల కమీషనర్ శేషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ పెట్టాలన్న ఆలోచన చాలా ఉత్తమమైనదే. సినిమా వాళ్లకు, క్రికెట్ ఆటగాళ్లకు ఫ్యాన్స్ అసోసియేషన్లు వుంటాయి. ఈ ఫ్యాన్స్ అనే పదానికి అర్థం విసన కర్రతో విసిరే వాళ్లని; అలా కాకుండా శేషన్ ఇన్స్పైర్ సొసైటీ ఏర్పాటు చేయాలి. అందులో శేషన్ అభిప్రాయాలు, ఆలోచనలున్న గవర్నమెంటు వుద్యోగులను సభ్యులుగా చేర్పించాలి. వారికి ప్రజలు సహకరిస్తే ప్రభుత్వ పాలనలో నేరాలు, ఘోరాలు లేకుండా పోతాయి. నేతలు ఈ పద్ధతికి ఎలాగూ ఒప్పుకోరు. నిజాయితీ గల ప్రజలైనా శేషన్‌కు మద్దతుగా నిలవాలి.

గూడూరు -ఆవుల కొండయ్య

### ఇల్లు, ఒళ్లు అంతా ఎర్రమట్టే!

నెల్లూరు టవున్ మునిసిపల్ ఏరియాలోని మద్రాస్ హై వే రోడ్డు, వేదాయపాళెం నుండి మహాత్మా గాంధీ నగర్ మీదుగా వెంగళ రావు నగర్, డైకస్ రోడ్డు సెంటర్ లోని పొదలకూరు రోడ్డులో కలుస్తుంది. ఈ రోడ్డు పూర్వం తారు రోడ్డుగా వుండేది. అది పోయిన సంవత్సరం పడిన వర్షాలకు బాగా దెబ్బ తినింది. హైవేపై పోయేవాహనాలన్నీ మళ్లించడంతో రోడ్డు మరింత హానమయ్యింది. గుంటలు పడిన రోడ్డు స్థానే కొత్తది వేసే బదులుగా ఎర్రమట్టి వేసి సరిపెట్టారు. వేగంగా పోయే వాహనాల వల్ల ఈ రోడ్డు పైన ఎర్రమట్టంతా ప్రక్కనే కాపురమున్న మా ఇళ్ల పై బడి అవి ఎర్ర కోటలుగా మారాయి. బయట వుతికిన బట్టలు ఆరవేయడం గాని, శుభ్రంగా అన్నం తినే యోగం గాని ఈ ప్రాంతీయులకు లేదు. వున్నతాధికారులకు ఎన్నో సార్లు విన్నవించాం. ఫలితం లేక పోవడంతో 19 తేది రాస్తారోకో జరిపాం. అయినా స్పందనే లేదు. కోర్టు కెళ్లడం మినహా వేరే గత్యంతరం లేనట్లుంది.

నెల్లూరు -ఎం. రాధాకృష్ణయ్య

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

గుడ్లుపెట్టిన తర్వాత మాంసం కోసం అమ్ముతున్న కోళ్ల పై పన్నును రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం ఆనందకర విషయం. ముఖ్యంగా, నెల్లూరు జిల్లా నుండి కోళ్లను తమిళనాడు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తుంటారు. వీరందరూ పన్ను, ఇతర ఖర్చులన్నింటినీ కోళ్ల పెంపకం దారుల పైనే వేయడం వల్ల జిల్లా వాసులు అమిత నష్టాలను చవిచూస్తూ వచ్చారు. ఈ పన్నును తొలగించడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డి గారికి, మంత్రి కె. ప్రభాకర రావుకు కృతజ్ఞతలు.

నెల్లూరు -వి. కేశవయ్య

### అభ్యర్థుల దిగుమతి విధానం వద్దు

గుర్తింపు పొందిన ఏ రాజకీయ పార్టీ కూడా రాబోయే శాసన సభ ఎన్నికల్లో తమ పార్టీల తరపున పోటీ చేయించే అభ్యర్థులను ఎక్కడి నుంచో తెచ్చి దిగుమతి చేసే విధానాన్ని మానాలి. అభ్యర్థి పోటీ చేసే నియోజక వర్గానికి చెందిన వారై వుండాలి. నిత్యం ప్రజలతో సాన్నిహిత్యమూ, సమస్యలపట్ల అవగాహన, పోరాట పటిమ కల్గిన వారికే టిక్కెట్లివ్వాలి. పార్టీ నిధుల పేర ప్రలోభాలకు లొంగి అర్హతలేని అసమర్థులను అందలమెక్కించి ఎన్నికల ఆశయాలను అపహాస్యం చేయవద్దని మనవి.

జలదంకి -నిమ్మలపల్లి శ్రీనివాసులు

### 50 ఏళ్ళ క్రితం

### చిత్రజగత్

తెరమీద కొచ్చిన బొమ్మల్ని రివ్యూ చేస్తున్నాము. తయారయ్యే వాటిని తెల్పుతూ వున్నాము.

మరి తెరవెనుక, భాగోతం కూడా తెలియ వద్దూ, తారల తీర్లు, దర్శకుల దబాయింపు, ప్రొడ్యూసర్ల పటాటోపం, కంపెనీలలోని కుళ్లు - ఒకటేమిటి?

'చిత్రజగత్'లో మారు మూలలకు కూడా టార్చిలైట్ ఫోకస్ చేస్తే కనబడే దృశ్యాలన్నీ మీకు యికనుంచి తెలుస్తూ వుంటాయి. నిష్పక్షికంగా, నిర్భయంగా యదార్థం తెల్పటానికే "టార్చి".

వ్యక్తిగతం కాదు... వీపులు తడుముకోవద్దు... నిజమైతే సెరాహుషార్, అబద్ధమైతే హ్యామర్

* * *



Regd. No. HNL. 18


# Dr. Sarvepalli Radhakrishnan College of Commerce

అనుబంధ సంస్థలు

Dr. Sarvepalli Radhakrishnan

## JUNIOR & DEGREE COLLEGE

TEKKEMITTA EXTENSION - NELLORE - 3. PH: 25199

**(A CENTRE OF CAREER GUIDANCE)**

### డిగ్రీ పూర్తయిన సంవత్సరములోనే ఒక మంచి ఉద్యోగం

మా కళాశాలలో ఇంటర్ మరియు డిగ్రీ పూర్తి చేసిన వారికి పోటీ పరీక్షలలో సంవత్సరం లోపుగా విద్యార్థి శక్తి సామర్థ్యాలను బట్టి ఒక మంచి ఉద్యోగం **(UPSC, APPSC, Banks, LIC, Railways etc)** సంపాదించుకునే విధంగా అకడమిక్ కోర్సుతో పాటు, ఫౌండేషన్ కోర్సులో మా **20** సంవత్సరముల అనుభవంతో, శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ యిచ్చి "తిరుగులేని వ్యక్తులుగా" గా తీర్చిదిద్దుతాము.

అడ్మిషన్లు: ఇంటర్ - **M.P.C., Bi.P.C., H.E.C., C.E.C.,** ఇంగ్లీషు, తెలుగు
డిగ్రీ - **B.Com., B.A., (H.E.P)** మీడియంలు కలవు.

**INTER & DEGREE ADMISSION TEST: 12.6.94 at 10.00 A.M.**

Prospectus కొరకు రూ. 25/- Director, College of Commerce, Jawaharlal Road, Nellore - 3. పేరున పంపవలయును.

**P. Krishna Murthy,** M.Com
Director of Studies

### మా ప్రత్యేకతలు

(1) క్లాసులో విద్యార్థుల సంఖ్య 40 కి పరిమితం.
(2) Inter, EAMCET రెసిడెన్షియల్ శిక్షణలో 10 - 15 సంవత్సరముల అనుభవము గల ఉపాధ్యాయులు.
(3) డిగ్రీ పరీక్షలతో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ యిచ్చే అధ్యాపకులు ఢిల్లీలోని డా. ఎస్. రావు గారి అధ్వర్యంలో ఢిల్లీ, హైదరాబాదు మరియు మద్రాసు నుండి వచ్చెదరు.
(4) SSC/INTER ఫస్టు క్లాసు పొంది, Entrance Test లో పాసయిన వారు అడ్మిషన్‌కు అర్హులు.
(5) బాల, బాలికలకు హాస్టలు వసతి కలదు.

Estd: 1988 Phone: 25199

Dr. Sarvepalli Radhakrishnan

## SCHOOL OF SECONDARY EDUCATION

Somasekharapuram, Behind Jayabharath Hospital,

**Admissions for 1994 - '95**
**Play Class to Xth Class**

### ADMISSION TEST DATES

**5.6.1994 Sunday 9.00 a.m.**

**10 Seats for each class are available on First come First Serve basis.**

**Mrs. M. Beaulah Grace,** B.Sc., B.Ed.,
Vice Principal

**P. Krishna Murthy,** M.Com.,
Director


...d. Printed and Published by N... Press. OFFSET Printing at Navagara Paper Proc...